జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 30 జూన్ 2026
పేజీలు : 8

# జిల్లాలో భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి



నిర్మల్ జిల్లాలో కురుస్తున్న కురిసే భారీ వర్షాలు, వరదలు సంభవించినపుడు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తో పాటు ఇతర సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నుంచి ముందస్తు జాగ్రత్తల ద్వారా రక్షణ పొందగలుగుతామని అన్నారు. వర్షాకాలం ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, వైద్యారోగ్య, ఆర్ అండ్ బి శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటుందన్నారు.

# "ప్రజావాణి" సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



మంచిర్యాల "ప్రజావాణి" సమస్యల పరిష్కారంపై సంబధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు .ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



# గుప్పెడు గుండెకు సింగరేణి గట్టి భరోసా

## గోదావరిఖనిలో తొలి క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు

## కోల్‌బెల్ట్ ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలు

# షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి



# గుప్పెడు గుండెకు సింగరేణి గట్టి భరోసా

## గోదావరిఖనిలో తొలి క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు
## కోల్‌బెల్ట్ ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలు






**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల ఆరోగ్య పరిరక్షణలో సింగరేణి సంస్థ మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గోదావరిఖనిలో తొలి అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది. రామగుండం-1 ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం త్వరలోనే అధికారిక ప్రారంభానికి సిద్ధమైంది. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలు ఇకపై స్థానికంగానే అందుబాటులోకి రానుండడంతో వేలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులతో పాటు కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలకు ఇది పెద్ద వరంగా మారనుంది. సింగరేణి ఉద్యోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. గోదావరిఖని ప్రాంతంలో దాదాపు 33 వేల మంది సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్నారు. పెద్దపల్లి, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలకు కూడా ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ప్రస్తుతం గుండెపోటు వచ్చిన రోగులను హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి సుదూర నగరాలకు తరలించాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ప్రాణాలను కాపాడేందుకు అత్యంత కీలకమైన "గోల్డెన్ అవర్" సమయం వృథా అవుతోంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం గుండెపోటు వచ్చిన తొలి గంట అత్యంత కీలకమైనది. ఈ సమయంలోనే సరైన చికిత్స అందితే రోగి ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. ఈ అవసరాన్ని గుర్తించిన సింగరేణి యాజమాన్యం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది.

**కార్మికుడి ఆరోగ్యమే సంస్థ సంపద....**

కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం సింగరేణి సంస్థ ఏటా రూ.300 కోట్లకు పైగా వ్యయం చేస్తోంది. ముఖ్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల రిఫరల్స్ కోసం భారీ మొత్తాలను వెచ్చిస్తోంది. గత ఏడాది మాత్రమే గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న సుమారు 3 వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను హైదరాబాద్‌తో పాటు ఇతర నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. అయితే గుండె జబ్బుల విషయంలో ప్రతి నిమిషం విలువైనదిగా భావించిన యాజమాన్యం స్థానికంగానే అత్యాధునిక సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

**ఉత్తర తెలంగాణకు వరంగా క్యాథ్ ల్యాబ్....**

గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొత్తం 7,890 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్డియాలజీ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఐదు బెడ్ల సామర్థ్యం గల ఇంటెన్సివ్ కార్డియాక్ కేర్ యూనిట్, పది బెడ్ల ఐసీయూ, ప్రత్యేక ఔట్ పేషెంట్ విభాగం అందుబాటులో ఉంటాయి. గోదావరిఖని, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, పెద్దపల్లి, భూపాలపల్లి, మంథని తదితర ప్రాంతాలతో పాటు కోల్‌బెల్ట్ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు ఈ కేంద్రం ఉపయోగపడనుంది. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేసిన ఈ క్యాథ్ ల్యాబ్ కోసం సింగరేణి సంస్థ ఏడేళ్లలో దాదాపు రూ.50 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రతి నెల దాదాపు 3 వేల మందికి పైగా ఈ సేవలు అందుతాయని అంచనా వేస్తున్నారు.

**అందుబాటులో ఉండే సేవలు....**

ఈ క్యాథ్ ల్యాబ్‌లో రక్తనాళాల పరీక్షలు, యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ, స్టెంట్ అమరిక, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ సేవలు అందుబాటులో ఉంటాయి. అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, ప్రత్యేక శిక్షణ పొందిన వైద్య సిబ్బంది నిరంతరం సేవలు అందించనున్నారు. స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడం ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడే కేంద్రంగా గోదావరిఖని క్యాథ్ ల్యాబ్ నిలవనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వద్దు వద్దన్నారు-మక్కలు వేయమన్నారు

## ఇప్పటికి డబ్బులు రాలేదని రైతుల ఆవేదన



**జన్నారం,జూన్29(ప్రజాజ్యోతి)**కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు వేయ కండి పంట మార్పిడి చేయండి అంటే కలమడుగు గ్రామానికి చెందిన కొందరు రైతులు మొక్కజొన్న పంట వేశారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న అమ్మి మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నాయి కావున పంట పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు.బాద లక్ష్మణ్ అనే రైతుకు మొక్కజొన్న డబ్బులు 3 లక్షలు రావాలని,మూడు నెలలు గడిచిన ఇప్పటికి తన ఖాతాలో డబ్బులు జమ కాలేదని,తన ఖాతాలో డబ్బులు జమ కాకపోతే ఆత్మహత్యే శరణ్యమని పురుగుల మందు డబ్బా పట్టుకొని ఆవేదన వ్యక్తం చేశాడు.గత కేసీఆర్ ప్రభుత్వంలో వడ్లు గాని మరియు ఏ పంట గాని తడిసిన ధాన్యాన్ని కూడా కొన్నారని ధాన్యం డబ్బులు వెంటనే మా ఖాతాలో జమ అయ్యేవని ప్రస్తుత ప్రభుత్వం మూడు నెలలు గడిచిన గాని మా ఖాతాల్లో డబ్బులు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేము అమ్మిన మొక్కజొన్న పంట డబ్బులు వెంటనే తమ ఖాతాలో జమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నక్క రాజేందర్, జక్కుల వెంకటేష్ ,సదాళ్ల సురేష్, కిరణ్ ,అరుణ్ గౌడ్ ,రాజేష్, లక్ష్మణ్ లో పాల్గొన్నారు

# సింగరేణి ఉద్యోగం ప్రమాదాలతో ముడిపడి ఉంటుందని, ప్రతి ఉద్యోగి రక్షణ ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి

**డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్**

**డ్యూటీలో మృతి చెందిన సింగరేణి కార్మికుడి కుటుంబానికి రూ.20.34 లక్షల ఆర్థిక సహాయం**

**మంచిర్యాల, జూన్ 29 (ప్రజాజ్యోతి):** సింగరేణి ఉద్యోగం ప్రమాదాలతో ముడిపడి ఉంటుందని, ప్రతి ఉద్యోగి రక్షణ ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ సూచించారు . మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఆర్కే-7 భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుడు సూదమల్ల వెంకటేష్ కుటుంబానికి సోమవారం సింగరేణి యాజమాన్యం ఆర్థిక సహాయం చెక్కులను అందజేసింది. ఆర్కే-7 గనిలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న వెంకటేష్ కొద్ది రోజుల క్రితం విధుల్లో ఉండగా స్పృహ కోల్పోయి రైల్స్‌పై పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ చికిత్స పొందుతూ మరణించాడు. కంపెనీ అతని మరణాన్ని ఫాటల్ మరణంగా పరిగణించింది. దీంతో సంస్థ నిబంధనల ప్రకారం కుటుంబ సభ్యులు మ్యాచింగ్ గ్రాంట్ ఆర్థిక సహాయానికి అర్హత పొందారు. ఈ సందర్భంగా వెంకటేష్ భార్య స్రవంతికి ఉద్యోగుల జీతాల నుంచి సేకరించిన 10 లక్షల 34 వేల 208 తో పాటు యాజమాన్యం తరపున మ్యాచింగ్ గ్రాంట్ కింద 10 లక్షల చెక్కును అందజేశారు. మొత్తం 20 లక్షల 34 వేల 208 ఆర్థిక సహాయం కుటుంబానికి అందింది. ఈ చెక్కులను ఆర్కే-7 గని మేనేజర్ తిరుపతి, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగం ప్రమాదాలతో ముడిపడి ఉంటుందని, ప్రతి ఉద్యోగి రక్షణ ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎంత నష్టపరిహారం ఇచ్చినా కోల్పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేమని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రమాదాల సమయంలో కూడా బాధిత కుటుంబాలకు సింగరేణి



అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. వెంకటేష్ భార్యకు డిపెండెంట్ ఉద్యోగ అవకాశంతో పాటు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించడం సంస్థ ప్రత్యేకత అని అన్నారు. గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా మాట్లాడుతూ, ఉద్యోగులు నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలకు గురికాకుండా రక్షణ చర్యలతో ఉత్పత్తి కార్యకలాపాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి సంతోష్ కుమార్, సంక్షేమ అధికారి సంతన్, పిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుంచి సింగరేణి వ్యాప్తంగా సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

### సింగరేణి చరిత్రలో తొలిసారిగా అధికారులు రిలే నిరాహార దీక్షలకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది

### పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిలు సహా ప్రధాన డిమాండ్ల సాధనకు ఉద్యమం ఉధృతి





**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం సింగరేణి వ్యాప్తంగా సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షలు సింగరేణి హెడ్ ఆఫీస్‌తో పాటు శ్రీరాంపూర్ ఎరియా ,జైపూర్ పవర్ ప్లాంట్, గోదావరిఖని ఇల్లందు, మణుగూరు కొత్తగూడెం తదిరత అన్ని ఏరియాల్లో ప్రారంభమయ్యాయి. నేటి (జూన్ 29) నుంచి జూలై 13 వరకు ఈ ఉద్యమ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు అధికారుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. శ్రీరాంపూర్‌లో అధికారుల రిలే నిరాహార దీక్షకు పలువురు సంఘీ భావం తెలిపారు.శ్రీరాంపూర్ ఏరియాలోని జీవన్ కార్యాలయం ముందు అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పొనుగోటి శ్రీనివాస్, లక్కాకుల మహేష్, వెంకన్న, రఘురాం తదితరులు పాల్గొన్నగా ,ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న అధికారులకు శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన డీజీఎం (పర్సనల్), డీజీఎం (ఫారెస్ట్రీ), డీజీఎం (పర్చేజ్), డీజీఎం (ఐఈడీ), ఏరియా ఇంజనీర్, పీఓ ఎస్ఆర్‌పీ ఓసీపీ, ఏరియా సర్వే అధికారి తదితరులు సంఘీభావం ప్రకటించి తమ మద్దతు తెలిపారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొని తమ ఐక్యతను చాటినట్లు తెలిపారు.సింగరేణి చరిత్రలో తొలిసారిగా అధికారులు రిలే నిరాహార దీక్షలకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. యాజమాన్యంలో భాగస్వాములుగా పిలవబడే సింగరేణి అధికారులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ స్థాయిలో ఆందోళనలకు దిగడం చర్చనీయాంశంగా మారింది. ప్రధాన డిమాండ్లపై యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకపోవడం తో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఇప్పటికే తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులు పలు దశల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మొదటి దశలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ జూన్ 17, 19, 22 తేదీల్లో భారీ ర్యాలీలు, మహాధర్నాలు నిర్వహించారు. పలు ఏరియాల్లో అధికారుల భారీ సమీకరణతో యాజమాన్యం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. వివిధ స్థాయిల్లో సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఇప్పటివరకు తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడంతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆందోళనను మరో మెట్టుపైకి తీసుకెళ్తూ సింగరేణి హెడ్ ఆఫీస్‌తో పాటు శ్రీరాంపూర్, బెల్లంపల్లి, ఎస్టీపీ, రామగుండం, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి తదితర అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు, అలాగే జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. అధికారుల ప్రధాన డిమాండ్లలో మొదటిది పే అప్‌గ్రేడేషన్ అమలు. కోల్ ఇండియా లిమిటెడ్‌లో 2026 జనవరి నుంచి పే అప్‌గ్రేడేషన్ అమలులోకి వచ్చినప్పటికీ, సింగరేణిలో ఇప్పటివరకు అమలు కాలేదని అధికారులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం దీనిని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ప్రవేశపెట్టి అమలు చేయాల్సి ఉందని తెలిపారు .రెండో ప్రధాన డిమాండ్ పనితీరు ఆధారిత వేతన ప్రోత్సాహకం (పీఆర్‌పీ) బకాయిల చెల్లింపు. 2007లోనే పీఆర్‌పీ జీతంలో భాగమని ఒప్పందం జరిగినప్పటికీ, ప్రస్తుతం 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలకు సంబంధించిన పీఆర్‌పీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. కోల్ ఇండియాలో ఇప్పటికే 2022-23, 2023-24 సంవత్సరాల పీఆర్‌పీ చెల్లింపులు పూర్తికాగా, 2024-25 చెల్లింపులకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే సింగరేణిలో ఇప్పటివరకు 2022-23 సంవత్సరానికి సంబంధించిన పీఆర్‌పీ కూడా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఇక అధికారుల ఇతర ప్రధాన డిమాండ్లలో ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు ఉన్న విధంగా విద్యుత్ ఛార్జీల మినహాయింపు, ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదివే అధికారుల పిల్లలకు ఫీజుల రీయింబర్స్‌మెంట్, పారదర్శక పదోన్నతి విధానం అమలు, అధికారుల గౌరవాన్ని కాపాడే చర్యలు వంటి అంశాలు ఉన్నాయి. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అధికారుల సంఘం నాయకులు హెచ్చరించారు.

## బీసీ సంఘాల బలోపేతానికి జాతీయ నాయకత్వం పిలుపు

**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** బీసీల సంక్షేమం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జాతీయ నాయకత్వం అందిస్తున్న పిలుపు మేరకు జిల్లాలో బీసీ సంఘాలను మరింత బలోపేతం చేస్తామని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ తెలిపారు.మంచిర్యాల జిల్లా కేంద్రానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్చర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ విచ్చేయగా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంటేశ్వర రావు



జాతీయ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన, సంక్షేమం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలో సంఘాలను మరింత పటిష్టం చేసి, బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని గుమ్ముల శ్రీనివాస్ అన్నారు.

## పల్లెవెలుగు బస్సుకు ఎక్స్‌ప్రెస్ ముసుగు

**మంచిర్యాలరూరల్ జూన్29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ప్రజలకు తక్కువ ఖర్చుతో సురక్షిత ప్రయాణం అందించాల్సిన సంస్థ.కానీ ఇటీవల పల్లెవెలుగు బస్సులకు ఎక్స్‌ప్రెస్ రంగులు వేసి, ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రయాణికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయి.




సేవలు పల్లెవెలుగు స్థాయిలోనే ఉండి, చార్జీలు మాత్రం ఎక్స్‌ప్రెస్ పేరుతో వసూలు చేయడం సమంజసమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.జూన్ 22న మంచిర్యాల డిపో నుంచి గుడిహత్నూర్‌కు ప్రయాణించిన ఓ ప్రయాణికుడు,తాను ఎక్కిన బస్సులో పల్లెవెలుగు బస్సుకు ఉండే సీట్లు,సౌకర్యాలే ఉన్నాయని, బస్సు బయట ముందుభాగానికి ఎక్స్‌ప్రెస్ రంగులు ఉండటంతో కండక్టర్ ఎక్స్‌ప్రెస్ టికెట్ ఇవ్వడం పై ప్రశ్నించగా "మేము ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే చార్జీలు వసూలు చేస్తున్నాం.ఇందులో మా పాత్ర ఏమీ లేదు"అని కండక్టర్ సమాధానం తెలపడంతో ప్రయాణికుడు అవాక్కాయ్యడు. ఈసమాధానం మరిన్ని ప్రశ్నలకు దారితీస్తోంది. బస్సు రంగులు మార్చినంత మాత్రాన అది ఎక్స్‌ప్రెస్ బస్సుగా మారిపోతుందా? ఎక్స్‌ప్రెస్ బస్సులకు ఉండాల్సిన ప్రమాణాలు,సౌకర్యాలు, నిర్వహణ లేకపోయినా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడం ఏ నిబంధన ప్రకారం జరుగుతోంది?దీనిపై టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తూ ప్రజా సంక్షేమాన్ని ప్రచారం చేస్తోంది.మరోవైపు అదే ఆర్టీసీ సంస్థ పురుష ప్రయాణికుల నుంచి ఎక్స్‌ప్రెస్ పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తోందన్న ఆరోపణలు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి.ప్రభుత్వ సంక్షేమ పథకాల భారాన్ని పరోక్షంగా ఇతర ప్రయాణికులపై మోపుతున్నారా?అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, రైతులు, కూలీలు, విద్యార్థులు,చిన్న ఉద్యోగులు ఎక్కువగా పల్లెవెలుగు బస్సులపైనే ఆధారపడుతుంటారు.వీరిలో చాలామంది ప్రతిరోజూ బస్సుల్లోనే ప్రయాణిస్తారు.ఇలాంటి పరిస్థితుల్లో బస్సు సేవల్లో గణనీయమైన మార్పు లేకుండా కేవలం పేరును లేదా రంగును మార్చి అధిక చార్జీలు వసూలు చేస్తే,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే వర్గాలపై అదనపు భారం పడుతుంది.ఈవ్యవహారంపై మంచిర్యాల డిపో మేనేజర్‌ను సంప్రదించే ప్రయత్నం చేసినప్పటికీ స్పందన లభించలేదు.ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అధికారులు మౌనం పాటించడం కూడా విమర్శలకు తావిస్తోంది.ప్రజల డబ్బుతో నడిచే సంస్థగా టీజీఎస్ఆర్టీసీ పారదర్శకంగా వ్యవహరించడం,ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు వెల్లడించడం అవసరం.పల్లెవెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌గా చూపించి అధిక చార్జీలు వసూలు చేసే విధానాన్ని వెంటనే నిలిపివేయాలి. ప్రజా రవాణా సంస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతినకుండా ఉండాలంటే, సేవల్లో నాణ్యత పెంచడం,చార్జీల విషయంలో పారదర్శకత పాటించడం అత్యంత అవసరం.ప్రజల జేబులపై భారం వేసే నిర్ణయాల కంటే,ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే నిర్ణయాలే ఆర్టీసీ భవిష్యత్తుకు మేలు చేస్తాయి.

# అవినీతిమయంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాలన

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపణ

### ముఖేష్ గౌడ్ సస్పెన్షన్‌ను నిరసిస్తూ బీజేపీ ధర్నా





**మంచిర్యాల, జూన్ 29 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాలనగా అవినీతిమయంగా మారిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్ సస్పెన్షన్‌ను నిరసిస్తూ బీజేపీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో కార్పొరేషన్‌లో నెలకొన్న సమస్యలు, అవినీతి అంశాలపై బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడగా, ఆయనను సమావేశం నుంచి సస్పెండ్ చేయాలంటూ మేయర్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ చర్యను నిరసిస్తూ బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు మున్సిపల్ కౌన్సిల్ హాల్ ఎదుట ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు న గునూరి వెంకటేశ్వర్ గౌడ్, కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ లు మాట్లాడుతూ, కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుపడుతూ బీజేపీ గొంతులను అణచివేస్తున్నారని ఆరోపించారు. పట్టణంలోని అనేక డివిజన్లలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పట్టణ సమస్యలపై ప్రశ్నించినందుకే ముఖేష్ గౌడ్‌ను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని వెంకటేశ్వర్ గౌడ్ విమర్శించారు. కార్పొరేషన్ అభివృద్ధి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులు, ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం లేదని అన్నారు. మహా ప్రస్థానం నిర్మాణానికి రూ.4 కోట్ల కేంద్ర నిధులు మంజూరయ్యాయని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అమృత్-2.0 పథకం కింద నిధులు విడుదలయ్యాయని, చెరువుల పునరుద్ధరణకు కూడా కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. బీజేపీ తరపున కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించినప్పటికీ, దాన్ని స్వీకరించకపోవడం బాధాకరమని వారు ఆరోపించారు. మంచిర్యాల కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, పెద్దపల్లి పురుషోత్తం, కృష్ణమూర్తి, పట్టి వెంకటకృష్ణ, బియ్యాల సతీష్ రావు, మొటపలుకుల తిరుపతి, ఆకుల అశోక్ వర్ధన్, జోగుల శ్రీదేవి, జయరామారావు, సత్రం రమేష్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, వైద్య శ్రీధర్, కొయ్యడ పద్మ, పచ్చ స్వప్నరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య



**మంచిర్యాల, జూన్ 29 (ప్రజాజ్యోతి):** విద్యావ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించి పాఠశాల వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడలు, అదనపు తరగతి గదులు తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు దిశగా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి, విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# " ప్రజావాణి" సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల, జూన్ 29 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల " ప్రజావాణి" సమస్యల పరిష్కారంపై సంబధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు .ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన రామటెంకి రాజమల్లు తన తండ్రి నుంచి ఆధీనంలో ఉన్న ఇల్లు, పెరడును కొందరు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంత వాసులు గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయానికి వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలను రామకృష్ణాపూర్ వరకు పొడిగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గొర్రె శ్రీనివాస్ తనకు లొంగిపోయిన మావోయిస్టుల కోటాలో కేటాయించిన స్థలం కబ్జాకు గురైందని, తగిన చర్యలు తీసుకుని భూమిని తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామానికి చెందిన బోయిని లచ్చయ్య తన భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన కాదం బీరయ్య తమ గ్రామంలోని కురుమగూడెంలో మురుగు కాలువలు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన ఉప్పరి ఆశ్రిత తనకు సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లోని వల్లభాయినగర్‌కు చెందిన వెల్దండి మల్లేశ్వరి తన భర్త మరణించడంతో ఆయన పేరిట ఉన్న పింఛన్‌ను తన పేరిట మార్చి ఇవ్వాలని అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 48 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె హరిత



**కొమరం భీం జిల్లా ప్రతినిధి( వాంకిడి) జూన్ 29 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా వాణికి వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు సమావేశపు మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడా లన్నారు. శాఖల వారిగా ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా సిర్పూర్(టి) మండలం లక్ష్మీపూర్ బెంగాలీ క్యాంపుకు చెందిన తీతీ మండల్ తనకు దివ్యాంగుల పెన్షన్ కావాలని దరఖాస్తు చేసింది. తిర్యాని మండలం గోయగాం గ్రామానికి చెందిన అడ జంగు తన భూమి ఇతరులు అక్రమంగా కబ్జా చేసుకుని సాగు చేస్తున్నారని తనకు న్యాయం చేయాలని కోరారు. కాగజ్నగర్ మండలం ఓల్డ్ కాలనీకి చెందిన మహమూద ఫాతిమా తనకు 14వ వార్డులో అంగన్వాడి టీచర్గా బదిలీ చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని జనకా పూర్ కు చెందిన దుర్గం దుర్గాబాయి తన అనుమతి లేకుండా తన భూమిలో విద్యుత్ స్తంభాలు వేశారని ఫిర్యాదు చేశారు. రెబ్బెన మండలం రాజారం గ్రామానికి చెందిన కాటుకూరి అంజ య్య తాను సాగు చేసుకుంటున్న భూమిని అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని తనకు న్యాయం చేయాలని కోరారు. ఆసిఫా బాద్ మండలం అప్పపెల్లి గ్రామానికి చెందిన కోట మొండయ్య తనకు చెందిన భూమి ఓపెన్ కాస్ట్ గనిలో పోయిందని తనకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

## కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు: అక్బర్ అలీ



**రామకృష్ణాపూర్,జూన్ 29 (ప్రజా జ్యోతి):**ఆర్కేపీ సీహెచ్పీలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి హరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ మాట్లాడుతూ కార్మికుల 31 డిమాండ్లపై యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చామని, సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. జూలై 1న డిమాండ్స్ డే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరి రామకృష్ణ సీహెచ్పీలో పరిష్కరించిన సమస్యలను కార్మికులకు వివరించారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, సీతారామారావు, నాగరాజు, విజయ్కుమార్, కృష్ణస్వామి, సిరాజుద్దీన్, శ్రీధర్, డొక్కు శ్రీనివాస్, జంగం శ్రీనివాస్, కోటి ప్రవీణ్, స్వామి, మల్లమ్మ, రజిత, చిలకమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గుట్టకు పోటెత్తిన భక్తజనం





-నిజ జ్యేష్ఠ పౌర్ణమి పురస్కరించుకుని శ్రీవారి దర్శనం

-సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న 180 జంటలు

-భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పక్కా ఏర్పాట్లు

**దండేపల్లి, జూన్ 29(ప్రజాజ్యోతి) :**మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నిజ జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి అశేష భక్తజనం తరలివచ్చారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

### భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఈ పవిత్ర రోజున స్వామివారి వ్రతం ఆచరిస్తే శుభం కలుగుతుందని నమ్మే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 180 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నోచుకున్నారు. భక్తుల హరినామ స్మరణతో గూడెం గుట్ట పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

### భక్తులకు లభించిన మెరుగైన వసతులు

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది ముందస్తుగా పక్కా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, చల్లని తాగునీటిని సరఫరా చేశారు. వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేకంగా వాహనాల నియంత్రణ చేపట్టారు.భక్తుల కోసం లడ్డు, పులిహోర ప్రసాదాలను కౌంటర్ల ద్వారా నిరంతరాయంగా అందుబాటులో ఉంచారు.దర్శనానికి వచ్చిన భక్తులందరికీ దేవస్థానం తరఫున భారీ ఎత్తున ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.?భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అర్చకులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పౌర్ణమి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

# తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా గణనీయం

కులపరమైన గుర్తింపు విషయంలో కొన్ని పరిస్థితుల కారణంగా వాస్తవ సంఖ్య తగ్గి కనిపిస్తోంది

కొండ దేవయ్య పటేల్ , సీనియర్ నాయకులు, రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం

ఘనంగా మున్నూరు కాపు పటేల్ సంఘం జిల్లా సమావేశం





**మంచిర్యాల/ఆసిఫాబాద్, 29, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, కులపరమైన గుర్తింపు విషయంలో కొన్ని పరిస్థితుల కారణంగా వాస్తవ సంఖ్య తగ్గి కనిపిస్తోందని రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం సీనియర్ నాయకులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం పటేల్ జిల్లా ముఖ్య సమావేశం గోలేటి పట్టణంలోని సింగరేణి క్లబ్ ఏసీ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగాం రాజారాం పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్న సోమశేఖర్ పటేల్, ఆకుల సత్తన్న పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మున్నూరు కాపు కుల బాంధవ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో ప్రతి ఒక్కరూ తమ పేర్ల పక్కన పటేల్ అనే గుర్తింపును నమోదు చేసుకోవాలని సూచించారు. మున్నూరు కాపుల అసలు గుర్తింపును పరిరక్షించేందుకు తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ పేరుతో 2018లో సంఘం స్థాపించబడిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో లక్ష మంది సభ్యులతో బ్యాలెట్ పద్ధతిలో కమిటీ ఎన్నికలు నిర్వహించి సంఘం బలాన్ని చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. గ్రామస్థాయి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా గజ్జల లక్ష్మణ్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిశెట్టి సదాశివు పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కుందారపు శంకరమ్మ పటేల్ను నియమించారు. అదనంగా మరో 20 మందికి జిల్లా కమిటీలో అవకాశం కల్పించారు. రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కోసం గ్రామస్థాయి సంఘాల వివరాలను సేకరించి రాష్ట్ర కమిటీకి పంపాలని సూచిస్తూ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ పటేల్కు డేటా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అన్నం రమేష్ పటేల్ సహా పలువురు నాయకులు, కుల బాంధవ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమావేశానికి హాజరైన అందరికీ కొండ దేవయ్య పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం "జై మున్నూరు కాపు -- జై పటేల్" నినాదాలతో విజయవంతంగా ఈ కార్యక్రమం ముగిసింది.

# సాధించుకున్న హక్కులను బలహీనపరిచేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారు

**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి**

**జేబీసీసీఐ--12వ వేతన ఒప్పందం తక్షణమే ప్రారంభించాలని**

**సింగరేణి జేఏసీ నాయకులు**

**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** సాధించుకున్న హక్కులను బలహీనపరిచేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, అలాగే కోల్ ఇండియా, సింగరేణి కార్మికులకు సంబంధించిన జేబీసీసీఐ--12వ వేతన ఒప్పంద ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని జాతీయ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించనున్న భారీ సంయుక్త నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎం ఎస్ సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పాలన సాగిస్తోందని విమర్శించారు. ఉద్యోగ భద్రత, వేతన హక్కు, ఎనిమిది గంటల పని విధానం, ట్రేడ్ యూనియన్ హక్కులు, సామాజిక భద్రత వంటి కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను బలహీనపరిచేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ కోడ్‌లు అమలు లోకి వస్తే శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోయి కాంట్రాక్టు విధానం విస్తరించే ప్రమాదం ఉందని, కార్మికుల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను దెబ్బతీసే ఈ చట్టాలను కేంద్ర




ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జేబీసీసీఐ--12వ వేతన ఒప్పందం ప్రక్రియను లేబర్ కోడ్‌ల పేరుతో ఆలస్యం చేయడం తీవ్ర అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తున్న బొగ్గు పరిశ్రమలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు న్యాయమైన వేతన ఒప్పందాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం కార్మిక వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. సింగరేణి సంస్థ దేశానికి సంపదను సృష్టిస్తున్నప్పటికీ, సంస్థ పరిరక్షణ, ఖాళీ పోస్టుల భర్తీ, గనుల్లో భద్రతా ప్రమాణాల మెరుగుదల, కార్మిక సంక్షేమ పథకాల అమలుపై నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించే భారీ నిరసన కార్యక్రమానికి అన్ని ఏరియాల కార్మికులు, ఉద్యోగులు, మహిళా కార్మికులు, యువ కార్మికులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు సీతారామయ్య, వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, షేక్ బాజీ సైదా, ఐఎన్‌టీయూసీ నాయకులు శంకర్ రావు, గరిగ స్వామి, లాగల శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు తుమ్మల రాజిరెడ్డి, చంద్రశేఖర్, వెంగళ శ్రీను, హెచ్ఎంఎస్ నాయకులు అనిల్ రెడ్డి, కొమరయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమానికి పెద్దపీట... మందమర్రిలో సింగరేణి

**-ఏఐటీయూసీ నిర్మాణాత్మక సమీక్ష సమావేశం.**



**మందమర్రి, జూన్ 29(ప్రజాజ్యోతి ):** కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ సింగరేణి యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో 19వ నిర్మాణాత్మక సమీక్ష సమావేశాన్ని సోమవారం మందమర్రిలో నిర్వహించింది. మంద మర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జీఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటు న్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ఏఐటీయూసీ మందమర్రి శాఖ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి శాఖ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణపూర్ శాఖ కార్యదర్శి అక్బర్ అలీతో పాటు ఇతర నాయకులు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. అన్ని క్యాంటీన్లలో ఉద్యోగులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని టీ టైప్ క్వార్టర్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి నల్లటాప్ సీట్లు వేయాలని కోరారు. అలాగే మందమర్రి ప్రాంతంలోని గనులు, వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జవహర్‌నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భం గా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మిక సంఘాల పాత్ర కీలకమని అన్నారు. సంస్థ కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గత సమావేశంలో ప్రస్తావించిన అంశాల అమలు పురోగతి పై కూడా సమీక్ష నిర్వహించారు. యూనియన్ ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై జీఎం సానుకూలంగా స్పందిస్తూ, సాధ్యమైన పనులను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులు, కార్మిక సంఘాలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, కేకేఓసీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, ఎస్సై గ్రూప్ ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం (పర్సనల్) అశోక్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం (ఈ అండ్ ఎం) సురేష్, డీజీఎం (సివిల్) షేక్ మదీనా భాష, డీజీఎం ఏరియా స్టోర్స్ రవీందర్, హెచ్ఓడీ (ఎన్‌పీసీ) వెంకటేశ్వర్ రెడ్డి, డీవైపీఎం విజయ్ సందీప్, సీనియర్ పీఓ కార్తీక్ తదితర అధికారులు పాల్గొన్నారు. యూనియన్ తరపున ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, జీఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సి.వి. రమణతో పాటు పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

## సోనాల దేశాయ్ బీడీ సెంటర్ ను తరలించవద్దు: కార్మికుల ఆందోళన



**సోనాల, జూన్ 29 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని దేశాయ్ బ్రదర్స్ బీడీ సెంటర్ ను, ఇక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించవద్దని స్థానిక బీడీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ బీడీ సెంటర్ పై ఆధారపడి చాలా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుండి ఈ సెంటర్ ను తరలిస్తే, దూరాభారం పెరిగి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సోనాల దేశాయ్ బీడీ సెంటర్ తనలింపును నిలిపివేసేలా యాజమాన్యంతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పాత కక్షలతో వ్యక్తి హత్య

**రామకృష్ణాపూర్,జూన్ 29 (ప్రజా జ్యోతి):**రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామానికి చెందిన గజ్జి వెంకటేష్ అలియాస్ స్వామి (40) హత్యకు గురైన ఘటనపై రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పాత కక్షల నేపథ్యంలో ఆది వారం రాత్రి పొద్దైన మొబైల్ ఫోన్ విషయమై జరిగిన వాగ్వాదం అనంతరం ఒద్దెపల్లి రాజ్‌కుమార్ అలియాస్ కుమార్ సిమెంట్ రాయితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు శాస్త్రీయ ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోందని, కేసుకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలియజేయాలని ఎస్‌హెచ్‌ఓ కోరారు.

## ప్రతి అర్హుడి ఓటు నమోదు లక్ష్యం

**కాంగ్రెస్ బీఎల్ఏ లకు మంత్రి వివేక్ సూచనలు**



**రామకృష్ణాపూర్,జూన్ 29 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ--2 సమీక్ష సమావేశం భీమా గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశానికి మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి అర్హుడి ఓటు నమోదు కోసం బిఎల్ఏలు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి అలసత్వానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు. బూత్ వారీ కార్యాచరణ, ఇంటింటి పర్యటన, కొత్త ఓటర్ల గుర్తింపు అంశాలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, కార్యదర్శులు మహంకాళి శ్రీనివాస్, బానేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్, మల్లేష్, ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షులు పనాస రాజు, మొట్టె సుధాకర్, బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవ: దర్బాతాండలో తీరిన నీటి కష్టాలు



**నేరడిగొండ, జూన్ 29 (ప్రజా జ్యోతి):**మండలంలోని దర్బాతాండ గ్రామంలో సుదీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందనే విషయాన్ని స్థానిక గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన గ్రామంలో కొత్త బోరు బావిని వేయించారు. దీంతో తమ నీటి కష్టాలు తీరడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.తమ సమస్యను వెంటనే పరిష్కరించి నందుకు గాను, గ్రామస్తులంతా కలిసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అడగగానే నీటి వసతి కల్పించిన ఎమ్మెల్యేకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఆర్పీ-3 గనిపై ఐక్య కార్మిక సంఘాల గేట్ మీటింగ్

### 12వ వేజ్ బోర్డులో 40 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి: నాయకులు





**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** ఐక్య కార్మిక సంఘాల (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పీ-3 గనిపై మొదటి బదిలీలో గేట్ మీటింగ్ నిర్వహించారు. జూలై 1న కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు సన్నాహకంగా ఈ సమావేశం చేపట్టారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు . 1974 నుంచి ఇప్పటివరకు జరిగిన 11 వేజ్ బోర్డుల ద్వారా కార్మికుల వేతనాలు, అలవెన్సులు, సేవా రక్షణ, సంక్షేమ పథకాలలో అనేక మెరుగుదలలు కార్మిక సంఘాల నిరంతర పోరాటాల ఫలితంగానే సాధించగలిగామని తెలిపారు. మెరుగైన వేతనాల సాధనలో ఐఎన్టీయూసీ యూనియన్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. గతంలో దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది బొగ్గుగని కార్మికులు ఉండగా ప్రస్తుతం వారి సంఖ్య 2 లక్షల 12 వేలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. 11వ వేజ్ బోర్డులో కార్మికులకు 19 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ సాధించామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీవన వ్యయం, ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో 12వ వేజ్ బోర్డులో కనీసం 40 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ మంజూరు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని అ న్నారు. 11వ వేజ్ బోర్డు కాలపరిమితి ఈ నెలతో ముగుస్తున్నందున వెంటనే 12వ జేబీసీసీఐ వేతన కమిటీని ఏర్పాటు చేసి మెరుగైన వేతన సవరణలు అమలు చేయాలని కోరారు. సింగరేణి పరిరక్షణ కోసం కొత్త గనుల ఏర్పాటు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు, కార్మిక హక్కుల పరిరక్షణ, మెరుగైన వేతనాలు, అలవెన్సులు, సంక్షేమ చర్యల కోసం ఐక్య కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని తెలిపారు. జూలై 1న కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని, సింగరేణి 12 ఏరియాలకు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో ఐఎన్టీయూసీతో పాటు ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ కార్మిక సంఘాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు కలవేణి శ్యామ్, గరిగ స్వామి, పిట్ కార్యదర్శి రెక్కల గోపాల్, బ్రాంచ్ కమిటీ, పిట్ కమిటీ నాయకులు, అలాగే ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటమే మార్గం

### నాలుగు లేబర్ కోడ్ల రద్దు, జేబీసీసీఐ-12వ వేతన ఒప్పందం చర్చలు వెంటనే ప్రారంభించాలి

### గేట్ మీటింగ్‌లో జాతీయ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) నాయకులు

**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటమే మార్గం అని, నాలుగు లేబర్ కోడ్ల రద్దు, జేబీసీసీఐ-12వ వేతన ఒప్పందం చర్చలు వెంటనే ప్రారంభించాలని, మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో జాతీయ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-3 గని వద్ద జాతీయ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను నాయకులు తీవ్రంగా ఖండించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మి కుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. దేశ అభివృద్ధికి వెన్నెముకలైన కార్మికుల శ్రమను గౌరవించాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థల ఒత్తిళ్లకు లోబడి కార్మిక చట్టాలను బలహీనపరిచే చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని విమర్శించా రు. ఎన్నో దశాబ్దాలుగా కార్మిక ఉద్యమాల ద్వారా సాధించుకున్న ఉద్యోగ భద్రత, వేతన హక్కులు, ఎనిమిది గంటల పని విధానం, సామాజిక భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులను నిర్వీర్యం చేయడా నికే ఈ లేబర్ కోడ్‌లు రూపొందించబడ్డాయని ఆరోపించారు. లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే కాంట్రాక్టు విధానం మరింత విస్తరించడంతో పాటు శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోయి కార్మికులపై పని ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందన్నారు. కార్మికులను రక్షించే చట్టాల స్థానంలో యాజమాన్యాలకు అను కూలమైన విధానాలు తీసుకురావడం దేశ కార్మి క రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరిం చారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవి ధంగా బొగ్గు పరిశ్రమ కార్మికుల జీవితాలతో ముడిపడి ఉన్న జేబీసీ సీఐ-12వ వేతన ఒప్పందం ప్రక్రియను అనవసరంగా జాప్యం చేయడం అన్యాయమని మండిపడ్డారు. ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు న్యాయమైన వేతన ఒప్పందం అందించకుండా కాలయాపన చేయడం సమర్థనీయం కాదన్నారు. వెంటనే వేతన ఒప్పంద చర్చలు ప్రారంభించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 1న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించే భారీ సంయుక్త నిరసన కార్యక్రమంలో సింగరేణి అన్ని ఏరియాల కార్మికులు, ఉద్యోగులు, మహిళా కార్మికులు, యువజనులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని, నాలుగు లేబర్ కోడ్ల రద్దు , జేబీసీసీఐ-12వ వేతన ఒప్పందం అమలు వరకు ఉద్యమాలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సీతారామయ్య, వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, షేక్ బాజీ సైదా, ఐఎన్టీయూసీ నాయకులు శంకర్ రావు, గరిగ స్వామి, లాగల శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు తుమ్మల రాజిరెడ్డి, చంద్రశేఖర్, వెంగళ శ్రీను, హెచ్ఎంఎస్ నాయకులు అనిల్ రెడ్డి, కొమరయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బడి పిల్లల ఆరోగ్యం కోసం ఉపాధ్యాయుడి ఉదారత!

**రూ. 25 వేల సొంత ఖర్చుతో మినరల్ మిషన్ బహుకరణ**



**నేరడిగొండ జూన్ 29 (ప్రజాజ్యోతి):** మండలంలోని తేజాపూర్ గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ ఎస్) విద్యార్థుల తాగునీటి సమస్య తీరింది. పాఠశాలలో కొంతకాలంగా తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్ తక్షణమే స్పందించారు. గ్రామపంచాయతీ నిధులను కేటాయించి, పాఠశాల బోర్బావికి కొత్త మోటారును బిగించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

**ఉపాధ్యాయుడి గొప్ప మనసు:**

ఇదే పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్ తన ఉదారతను చాటుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులు కలుషిత నీరు తాగి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకూడదనే సత్సంకల్పంతో ఆయన ఒక అడుగు ముందుకు వేశారు. తన సొంత నిధులు రూ. 25,000 (ఇరవై ఐదు వేలు) వెచ్చించి పాఠశాల కోసం ఒక అధునాతన మినరల్ వాటర్ మిషన్‌ను తెప్పించారు.

**ఉపాధ్యాయుడికి సన్మానం:**

సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి ఈ మినరల్ వాటర్ మిషన్‌ను ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందుబాటులోకి తెచ్చారు.అనంతరం గ్రామ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్ మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, తన సొంత డబ్బులతో మినరల్ మిషన్‌ను బహుకరించిన ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. తోటి ఉపాధ్యాయుల కు ఆయన ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు కలిసి ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలి




రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమ వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, వాటిని పూరించిన తర్వాత తిరిగి సేకరించాలని పేర్కొన్నారు. ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీలోపు పూర్తి చేసి ప్రతిరోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, మహిళల వివాహానంతర ఇంటిపేరు మార్పులు వంటి వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి శనివారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాల ని, ఎంఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, పదవీ విరమణ పొం దిన ఉద్యోగులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగిం చుకోవాలని పేర్కొన్నారు. గిరిజన, సరిహద్దు ప్రాంతాల్లో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయినట్లు సూచించే స్టిక్కర్ ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజ ల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రతి ఈఆర్‌ఓ, ఏఈ ఆర్‌ఓ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించా లని, ప్రతి ఎన్యుమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపా రు. విధుల సమయంలో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బూత్ స్థాయి అధికారులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసే చర్యలు చేపడు తున్నామని తెలిపారు. జిల్లాలో మూడు శాసనసభ నియోజకవర్గాల కు సంబంధించి బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు .అదేవిధంగా, ఎన్యుమ రేషన్ ఫారాలు, బీఎల్ఓ కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తి చేసి ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు వివరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ వ్యాప్తంగా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలి

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**





**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఎలాంటి చిన్నపాటి విద్యుత్ ప్రమాదాలకు కూడా ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో అప్రమత్తంగా, సంసిద్ధంగా ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాను సందర్శించిన డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరిని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా ఈ అండ్ ఎం అధికారులు, ఇంజనీర్లు, సూపర్వైజర్లు, ఫోర్‌మెన్లకు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి విద్యుత్ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూగర్భ, ఉపరితల గనుల్లో విద్యుత్ పరికరాలు, యంత్రాల వినియోగంలో జరుగుతున్న భద్రతా ఉల్లంఘనలపై ఆయన వివరించారు. వివిధ గనుల్లో చోటుచేసుకుంటున్న నిర్లక్ష్యాలను ఫోటోలు, వీడియోల ద్వారా వివరించి వాటి వల్ల సంభవించే ప్రమాదాలను తెలియజేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా భద్రతా నిబంధనలను విస్మరిస్తే పెద్ద ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే "లోటో" (లాక్ అవుట్ ట్యాగ్ అవుట్) విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. డీడీఎంఎస్ వివరణ అనంతరం అధికారులు, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, డీడీఎంఎస్ కోమల్ చౌదరి ప్రస్తావించిన భద్రతా ఉల్లంఘనలు మన ఏరియాలో ఎక్కడైనా ఉన్నాయా అనే విషయాన్ని సమీక్షించి, వాటిని వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమణరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి నవోదయ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచిత పంపిణీచేసిన బన్సల్ సునీల్



కెరమెరి జూన్ 29 ప్రజా జ్యోతి మండలం కేంద్రంలోని సోమ వారం నవోదయ విద్యాలయంలోని నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లను విద్యర్థాలకు ఉచిత పంపిణీ చేయడం జరిగింది. చదువుతున్న పెద విద్యార్తుకు రాయడానికి చదువుకోడానికి ఎంతో ఉపయోగ పడుతుంది సునీల్ బన్సల్ దంపతులు ప్రతి తరగతి గది వెళ్లి విద్యార్థులకు యొక్క మాట్లాడే స్వాభావము పరిసిలిస్తూ విద్యార్థులతో మమైక్యమై పిల్లలు మాట్లాడే విధానాము చూసి చాల సంతోశించారు అనంతరం పాఠశాల బృందానికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్య క్రమంలోని కరస్పాండెంట్ అలుగొట్టు తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులు బృందం ఉన్నారు

## కేజీబీవీలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.





ఖానాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లాలోని ఆయా ప్రాం తాల్లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీలలో) విద్యార్థులందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమ వారం రాత్రి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండ లం అనంతపేట గ్రామంలో గల కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీ లించారు. పాఠశాల ఆవరణను మొత్తం నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వర్షాకాలం నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యా యుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి విద్యార్థుల తో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటి వారికి చెప్పిన సబ్జెక్టులను అడిగారు. వాటిల్లో నుంచి పలు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో లెక్కలు చేయించారు. సరిగ్గా లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను నాలుగు జట్లుగా విభజించి, వారితో జంబుల్ వర్డ్స్ అరేంజ్మెంట్ ఆటను ఆడిపించారు. విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఉత్సాహం చూపాలన్నారు.వసతి గృహంలో వారికి ఏవైనా సమ స్యలు ఉన్నాయేమో అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య ఉందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగానే, స్పందించిన కలెక్టర్ ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 29, జూన్ (ప్రజాజ్యోతి):**జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. ల అభివృద్ధి, కేసులు, ఎన్ ఫోర్స్ మెంట్ అమలు అంశాలపై తీసుకుంటున్న చర్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్.సి., ఎస్.టి. లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు నిర్మించుకోలేని వారికి గుత్తేదారుల సమన్వయంతో ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రగతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల హాజరు శాతం పెంపొం దించాలని, విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అధికారుల చొరవతో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ ద్వారా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో బెల్ట్ షాపులు అధికమవడంతో యువత పక్కదారి పడుతుందని, నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీరు ఇతర ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంబంధిత జనాభా అధికంగా ఉన్న జిల్లాలోని 7 గ్రామాలకు అదనంగా 20 లక్షల రూపాయల చొప్పున గ్రామపంచాయతీ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, సంక్షేమ వసతి గృహాలలో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల నియంత్రణపై ఎస్.సి., ఎస్.టి. లకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను గ్రామపంచాయతీలలో నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలుగుతుందని తెలిపారు. కేసుల పరిష్కారంలో సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సరైన ఆధారాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిరోధంపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి రిహాబిటేషన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆబ్కారీ - మద్య నిషేధ శాఖ సమన్వయంతో బెల్ట్ షాపుల నియంత్రణపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్ము నారాయణ, చిలుక రాజనర్సు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, గిరిజన అభివృద్ధి, టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ.ఎస్. శాఖల అధికారులు, కలెక్టరేట్ బి విభాగం పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోనాల మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్ ఐ ఆర్ అబ్జర్వర్ కు సన్మానం



**సోనాల, జూన్ 29 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలానికి నూతనంగా నియమించబడ్డ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఐ ఆర్ అబ్జర్వర్ జి. రాజు యాద వ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సంద ర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బిఎల్ఓ2 లు ఇప్పటికే నియమించబడ్డారని, ఎట్టి పరిస్థితుల్లో ఒక్క ఓటరు కూడా ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మన అంద రిపై ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ పథ కాలను ప్రతి గడపకు చేరే విధంగా చూడాలని అన్నారు. కార్య క్రమంలో సోనాల మండలం ఎస్ ఐ ఆర్ అబ్జర్వర్ బోథ్ ఆత్మ చైర్మన్ జీ .రాజు యాదవ్, డిసిసి కార్యదర్శిలు లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్,బోథ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగుడాల అనిష్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్,మహ ధుగూడ సర్పంచ్ లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, మాజీ మార్కెట్ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్, సీని యర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, తుల అజయ్‌కుమార్, సుధీర్ కుమార్, జ్ఞానేశ్వర్, మాధవరావు, అంకుష్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల బకాయిలకు మరో రూ.2 వేల కోట్లు విడుదల

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది**

**టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**



**మంచిర్యాల, 29, జూన్ (ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమకున్న చిత్తశుద్ధిని తెలంగాణ ప్రభుత్వం మరోసారి చాటుకుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో వెనుకడుగు వేయకుండా, బకాయిల చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా సోమవారం మరో రూ.2 వేల కోట్ల నిధులను విడుదల చేశారు. ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇచ్చిన హామీ ప్రకారం సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను 100 రోజుల్లో రూ.6 వేల కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత నెల 29న తొలి విడతగా రూ.2 వేల కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, ఇప్పుడు రెండో విడతలో మరో రూ.2 వేల కోట్ల నిధులను విడుదల చేసి తన నిబద్ధతను నిరూపించుకుంది. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. రిటైర్డ్ ఉద్యోగులు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సంబంధించిన జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బకాయిలను పూర్తిగా చెల్లించి వారి ఖాతాలను క్లియర్ చేసింది. ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో ఎలాంటి పెండింగ్‌లు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. అదేవిధంగా సెప్టెంబర్ 2025 వరకు రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన కమ్యూటేషన్ బకాయిలన్నింటినీ ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. అలాగే రూ.10 వేల లోపు విలువ కలిగిన చిన్న మొత్తాల బిల్లులన్నింటినీ పరిష్కరించింది. ఈ విభాగంలో దాదాపు 5 లక్షలకు పైగా ఉన్న టోకెన్లను గుర్తించి ఎలాంటి జాప్యం లేకుండా చెల్లింపులు చేపట్టింది.ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చూపుతున్న సానుకూల వైఖరి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ముజీబ్‌హుస్సేన్‌కు మంచిర్యాల జిల్లా టీఎన్జీవో తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మరో రూ.2 వేల కోట్ల బకాయిలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఓటర్లకు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశాలు**






**ఖానాపూర్ జూన్ 29( ప్రజా జ్యోతి)**ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాం ల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫాం లు అందివ్వాలని అన్నారు. బీఎల్ఓ లు మాత్రమే ఫాం లు పంపిణీ చేయాలని, ఫాం లు పంపిణీ చేసే అధికారం ఏ ఇతర వ్యక్తులకు లేదని స్పష్టం చేశారు. బీఎల్ఓ లు తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని చెప్పారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి 'హెల్ప్ డెస్క్' లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ యాప్ వినియోగించేందుకు అధికారం కేవలం బీఎల్ఓ లకు మాత్రమే ఉందన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివిధ మీడియా మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల నుంచి తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫాంలను తిరిగి తీసుకోవాలని తెలిపారు.కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియను మరింత వేగంగా చేపట్టాలన్నారు. ఫాం ల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని నియమాలు పాటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియలో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఈ వీసీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సంఘాలను ప్రోత్సహించాలి

**సంఘాల సమావేశంలో**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలో గల మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లాలోని మహిళా సంఘాలకు అంది స్తున్న రుణాల గురించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన మహిళలందరినీ స్వయం సంఘాలలో చేర్పించి, స్త్రీ నిధి రుణాలను అందించాలన్నారు. రుణాలను అందించి వారు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న యూనిట్లను నెల కొల్పే విధంగా చర్యలు చేపట్టాలని వివరించారు. జిల్లా స్వయం సంఘాలు గత కొద్ది సంవత్సరాలుగా రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులో అద్భుత ప్రగతి సాధిస్తున్నాయని కొనియాడారు. రుణాల తిరిగి చెల్లింపు విషయంలో డిజిటల్ పద్ధతులు అవలం బించాలని సూచించారు. డిజిటల్ పద్ధతి ద్వారా రుణ చెల్లింపు సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, ఎల్డీఎం రామ్ గోపాల్, శ్రీనిధి ప్రాంతీయ మేనేజర్ అనంత కిషోర్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రావెల్లడి**



**ఖానాపూర్ జూన్ 29( ప్రజా జ్యోతి )** ప్రతి సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇంది రమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖా స్తులను కలెక్టర్‌కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మూలా నక్షత్రంతో చదువుల తల్లి జ్ఞాన సరస్వతి సన్నిధిలో చిన్నారుల తొలి అడుగు

**భారీగా తరలివచ్చిన భక్తులు..**

**ప్రత్యేక పూజల్లో అమ్మవారి ఆశీస్సులు**



**బాసర, జూన్ 29 (ప్రజా జ్యోతి)** విద్యకు ఆదిదేవతగా పూజలందుకుంటున్న శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువై ఉన్న బాసర పుణ్యక్షేత్రం సోమవారం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా తమ చిన్నారుల విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టేందుకు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం చిన్నారుల కేరింతలు, భక్తుల అమ్మవారి నామ స్మరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.'ఓం శ్రీం హ్రీం సరస్వత్యై నమః' అనే మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. బియ్యంతో నింపిన పళ్లెంలో చిన్నారుల చేత 'ఓం', 'శ్రీ', 'అ' వంటి తొలి అక్షరాలను దిద్దించి, విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. తమ పిల్లలు విద్యావంతులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో మూలా నక్షత్ర సరస్వతి పూజను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అర్చనల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయంలో రోజంతా భక్తుల రద్దీ కొనసాగగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్,కడెం,ఉట్నూరులలో నూతన తహసిల్దార్ భవన నిర్మాణాలు



**ఖానాపూర్ జూన్ 29( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలో ఉట్నూర్,కడెం, ఖానాపూర్ మండలాల్లోనూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం,ఖానాపూర్ నియోజకవర్గం అబివృద్ధి చెందుతుంది అన్నారు. గత దశాబ్దాలుగా నియోజకవర్గంలోని మండలాల్లో పెండింగ్లో ఉన్న తాసిల్దార్ భవన నిర్మాణాల పట్ల ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే కృషిని కొనియాడారు

## జిల్లాలో భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**సమావేశంలో జిల్లా ఎస్పీ జానకితో**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాల వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలో కురుస్తున్న కురిసే భారీ వర్షాలు, వరదలు సంభవించినపుడు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తో పాటు ఇతర సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నుంచి ముందస్తు జాగ్రత్తల ద్వారా రక్షణ పొందగలుగుతామని అన్నారు. వర్షాకాలం ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, వైద్యారోగ్య, ఆర్ అండ్ బి శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటుందన్నారు. భారీ వర్షాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని వివరించారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, చెరువుల కింద ఉన్న ప్రజలకు, లోతట్టు ప్రాంతాల ప్రజలందరికీ వాతావరణ వివరాలు, నీటి మట్టపు వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. కుంగిన రోడ్లు, గుంతలు, ప్రమాదకర ప్రవాహాలు ఉండే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేసి, ఆవైపు ప్రజలెవరూ వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తేముందు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందుగా సమాచారం చేరవేయాలన్నారు. గర్భిణులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి తగిన చికిత్సలకొరకు సంబంధిత ఆసుపత్రుల్లోకి తరలించాలన్నారు. వరద ముంపు ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల ప్రజలను వరదలు వచ్చే అవకాశం ఉన్న సమయానికి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. రోడ్లు కోతకు గురైతే, విద్యుత్ అంతరాయం కలిగితే ఆ సౌకర్యాల పునరుద్ధరణకు ఆయా శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ముందస్తు రక్షణపై ఎన్డీఆర్ఎఫ్ బృందం విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరద సమయంలో ప్రాజెక్టులు, ప్రమాదకర చెరువుల ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బంది బందోబస్తు ద్వారా రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. లోతట్టు ప్రాంతాలకు ప్రజలెవరూ వెళ్లకుండా ఉండేలా పోలీసు శాఖ తరుపున కృషి చేస్తామని వివరించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవిస్తే రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఎస్పీ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సి డి డి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్లకు పెండింగ్ లో ఉన్న14 నెలల వేతనాలు విడుదల చేయాలి



**ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్**



**ఖానాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి )**( ఎస్ సి డి డి ) పరిధిలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో ఔట్సోర్సింగ్/యాక్టివిటీ విధానంలో పనిచేస్తున్న కార్మికుల కు పెండింగ్ ఉన్న వేతనాలు విడుదల చేయాలనీ ధర్నా చేసి కలెక్టర్ భవిష్ మిశ్రా కి షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో వర్క్ చేస్తున్నా వంట కార్మికులు, స్లీపింగ్ నైట్ వాచ్మెన్ డే వాచ్మెన్ శానిటేషన్ వర్కర్లకు గత 14 నెలలుగా జీతాలు లేక తీవ్రంగా ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు పరిశుభ్రత భోజనం భద్రత తో అత్యంత కీలకమైన పనులు నిర్విరామంగా నిర్వహిస్తున్నప్పటికీ వీరికి నేటికీ జీతాలు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం వల్ల కుటుంబాన్ని పోషించడానికి ఇబ్బందికరంగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం వంట కార్మికులకు జీవో ఎంఎస్ నంబర్ 49 ప్రకారం వేతనాలు నిర్ణయించినప్పటికీ ఆ జీవో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లకు పెండింగ్లో ఉన్న 14నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, జీవో ఎంఎస్ నంబర్ 60 ప్రకారం పూర్తి జీతాలు అమలు చేయాలని, అర్హులైన ఉద్యోగుల పేర్లు ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్ ఈసిఐ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని, ప్రతి నెల మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని, యాక్టివిటీ పద్ధతిని రద్దుచేసి, కనీసం ఔట్సోర్సింగ్ పద్ధతిని అమలు చేసి, జీవో ఎంఎస్ నెంబర్ 60 ను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్( ఎస్సీ డిడి ) అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు గిల్లి రాకేష్,హెచ్ సునీల్, లలిత, శాంత, బి లక్ష్మి, రాజవ్వ,రాధా, వరలక్ష్మి, సంధ్య, సంతోషి,నయనతార తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం

రెండు రోజుల్లో ముగ్గురిపై మూడు కేసులుముగ్గురు నిందితుల అరెస్ట్

వాట్సాప్ స్టేటస్‌లు, సోషల్ మీడియా పోస్టులతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసిన నిందితులు

ముగ్గురు నిందితుల సెల్ ఫోన్లు స్వాధీనం వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు అప్ర మత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)** జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలతో ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గత రెండు రోజుల్లో జిల్లా వ్యా ప్తంగా మూడు కేసులు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామ ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్ ఆర్మూర్‌లో జరిగిన ఘటనను వక్రీకరి స్తూ మత విద్వేషాలు రెచ్చ గొట్టే వీడియోను రూపొందించి తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్టు చేసినందుకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఇస్లాంపూర్‌కు చెందిన యూనుస్ (20), యూసుఫ్ ఆర్మూర్ ఘటనను వక్రీకరిస్తూ ఇరు వర్గాలను రెచ్చగొట్టే పోస్టులు సోషల్ మీడి యాలో ప్రచారం చేసినందుకు అతనిపై కూడా ఇచ్చోడ పోలీ స్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు.అలాగే ధనోరా (కె) గ్రా మపంచాయతీ పరిధిలోని ఇంకరిగూడకు చెందిన జాడి జస్వంత్ (18), రాజేశ్వర్ గ్రామంలో జరిగిన ఘటనను వక్రీకరిస్తూ గ్రామంలో, జిల్లాలో ప్రశాంతతకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు చేసినందుకు, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని, అతని సెల్‌ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, విద్వేషపూరిత పోస్టులు, వీడియోలు లేదా సందేశాలను ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్ట పరమైన చర్యలు కొనసాగు తాయని స్పష్టం చేశారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నిజానిజాలు నిర్ధారించుకోకుండా షేర్ చేయవద్దని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు తమ గ్రూపుల్లో లేదా స్టే టస్‌లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, వీ డియోలు, సందేశాలు కనిపించిన వెంటనే వాటిని తొలగించి సంబంధిత వ్యక్తులను హెచ్చరించాలని సూచించారు. నిర్లక్ష్యం చేసి నా లేదా ఉద్దేశ పూర్వకంగా కొనసాగించినా అవసరమైతే గ్రూప్ అడ్మిన్ల పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా కొనసాగు తోందని, ప్రజలు శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులకు సహ కరించాలని ఎస్పీ కోరారు. అ నుమానాస్పద పోస్టులు లేదా విద్వేషపూరిత సందేశాలుక నిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

జులై 1న దేశ వ్యాప్త నిరసనలు జయప్రదం చేయండి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పాత విధానాన్ని అమలు చేయాలి

గ్రామీణ ప్రాంత ఉపాధి కూలీ లకు 200, రోజులు పని కల్పించాలి

రోజువారి వేతనం 600 రూ పాయలు చెల్లించాలి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఘవులు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన విబిజిరామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చే యాలని డిమాండ్ చేస్తూ జులై 1న చేపట్టనున్న దేశవ్యాప్త నిరసన ను జయప్రదం చేయాలని సిఐటియు, వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా రాఘవులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా రాఘవులు మాట్లా డుతూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం తరపున ఆదిలాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో జులై 1, వ,తేదీన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, తలపెట్టిన ధర్నా, కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఈ జిల్లాలో ఉన్నటు వంటి గ్రామీణ ప్రాంత ఉపాధి హామీ కూలీ లు, వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం ప్రజలు ఉదయం 10, గంటల వరకు పెద్ద ఎత్తున పాల్గొని, విజయ వంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఎస్. న వీన్ కుమార్, సహాయ కార్యదర్శి ఆర్. సురేందర్, దర్శనాల నగేష్, పండుగ పోచన్న రైతు సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి బండి దత్తాత్రి, రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్. స్వామి జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆశన్న జిల్లా నాయకులు పోతన్న, రాజు, రాజక్కతదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ డిఎస్పీ గా వెంకట రామయ్య




**బాసర జూన్ 29 (ప్రజా జ్యోతి)**బాసర ట్రిపుల్ ఐటీ డిఎస్పీగా ఎం వెంకట రామయ్యను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్పి లను బదిలీలు చేస్తూ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలో భాగంగా బాసర ట్రిపుల్ ఐటీ కి డీఎస్పీగా ఎం వెంకట్రామయ్యను కేటాయించారు. ఇప్పటివరకు భైంసా ఎఎస్పీ పత్తిపాక సాయికిరణ్ ఇన్చార్జిగా వ్యవ హరించారు. ట్రిపుల్ ఐటీ కి రెగ్యులర్ డిఎస్పి నియమించడంతో భద్రత మరింత మెరుగుపడనుందని పలువురు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఐ ఆర్ ప్రక్రియ ను పరిశీ లించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సిరికొండ, జూన్ 29, (ప్రజా జ్యోతి)**ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండి యా "సర్" ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిరికొండలోని 158 బూత్ బి ఎల్ ఓ తో సిరికొండ బిఎల్ఎ గొర్బంద్ సం జీవ్, ప్రతి ఓటర్ ఇంటికి ఎన్యూమరేషన్ ఫామ్‌లు అందజేశారు.దీనికి సిరికొండ సర్ సూపర్ వైజర్ రాజే శ్వర్ (ఆర్ ఐ), గణేష్,సిరికొండ (జి పిఒ) సంతోష్, ఆధ్వర్యంలో జరిగిన ఎన్యూమరేషన్ ప్రక్రియను సిరికొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్, సిరికొండ నాయకులు పిఎ స్-15 9, బిఎల్ ఎ -2 ముక్రం, ప్రభాకర్ పటేల్ పాల్గొని పరిశీలించారు.

## రైతుల సంక్షేమానికి అండగా సహకార సంఘాలు



**లక్ష్మణ చాంద, జూన్ 29 (ప్రజా జ్యోతి)**అంతర్జాతీయ సహకార వ్యవ సాయ సంఘం వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో సహకార వ్యవసాయ వారోత్సవా లను సోమవారం రోజున ఘనంగా జరుపుకున్నారు. 'సహకారముతో సమృద్ధి' స్వర్ణోత్సవ సంవత్సరాల అంశాన్ని పురస్కరించుకొని ఏర్పా టు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమాని కి సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాజు అధ్యక్షత వహించారు. సహకార సంఘంలో జెండాను ఎగురవేసి,హాజరైన వారితో సహ కార ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీ ణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక లాంటిదని,ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు,సీఈఓ వజీర్,స్థానిక రైతులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ సమాజం కోసం 'పరిణయ' ఎలైట్ మ్యాట్రిమోనీ సేవలు ప్రారంభం

**ఫౌండర్ విశ్వనాథుల పుప్పగిరి**

**ఖానాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి)**తెలంగాణ వ్యాప్తంగా విశ్వ కర్మ సమాజానికి చెందిన యువతీ యువకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'పరిణయ' విశ్వబ్రాహ్మణ ఎలైట్ మ్యాట్రిమోనీ సేవలను ప్రారంభించినట్లు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ అండ్ ఫౌండర్ విశ్వనాథుల పుప్పగిరి ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక కాలంలో వధూవరుల ఎంపికలో సరైన సమాచారం, నమ్మకమైన సంబంధాలను కనుగొనడం ఒక సవాలుగా మారిన నేపథ్యంలో, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక వేదికను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు.మన సామాజిక విలువలను గౌరవిస్తూ, ఉన్నత విద్యావంతులైన మరియు విభిన్న వృత్తి రంగాల్లో స్థిరపడిన విశ్వ కర్మ కుటుంబాల కోసం ఈ వేదిక ఒక వారధిగా పనిచేస్తుందని పుప్పగిరి గారు పేర్కొన్నారు. 'పరిణయ' ఎలైట్ మ్యాట్రిమోనీ ప్రత్యేకతల విషయానికి వస్తే, ఇది పూర్తిగా కేవలం విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులస్తుల కోసం మాత్రమే రూపొందించబడింది. సభ్యుల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించడం ద్వారా నమ్మకమైన మరియు సురక్షితమైన సంబంధాలను పెంపొందించడానికి ఇం దులో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.అంతేకాకుండా, ఆధునిక సాంకేతికతను జోడించి, వినియోగదారులు తమకు నచ్చిన జీవిత భాగస్వామిని సులభంగా వెతుక్కునేలా ఈ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. విశ్వకర్మ సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకుని, తమ కుటుంబాల్లోని యువతీ యువకులకు తగిన వివాహ సంబంధాలను ఏర్పరచుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల వారు సంస్థ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించవచ్చు లేదా 9666435426 అనే ఫోన్ నంబర్ ద్వారా నేరుగా సంప్రదించవచ్చు.

## మరణించిన హోంగార్డు కుటుంబానికి జిల్లా పోలీసుల అండ

### హోంగార్డు లక్ష్మి కుమార్తె సౌజన్యకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ

### పోలీసు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటాం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)** అనారోగ్య కారణాల తో ఈ సంవత్సరం మార్చి నెలలో మరణించిన హోంగార్డు లక్ష్మి కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా నిలిచింది. సోమవారం జిల్లా పోలీసు ము ఖ్య కార్యాలయంలో హోంగార్డు లక్ష్మి కుమార్తె సౌజన్యకు కుటుంబ అవసరాల నిమిత్తం పోలీస్ వెల్ఫేర్ ఫండ్ లోని రూ .25,000 విలువైన ఆర్థిక స హాయం చెక్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు కుటుంబం ఒక కుటుంబం లాంటిదని, సేవ లో ఉన్నా, పదవీ విరమణ చేసినా లేదా కుటుంబ సభ్యులు ఎలాంటి ఆపదలో ఉన్నా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ వారికి అం డగా ఉం టుందని తెలిపారు. ఆపదలో ఉన్న పోలీసు, హోంగార్డు కుటుంబా లకు మానవ తాదృక్పథంతో సహాయ సహకారాలు అందించడం జిల్లా పోలీసు శాఖ బాధ్యతగా భావిస్తోందని పేర్కొన్నారు. మర ణించిన హోంగార్డు లక్ష్మి అందించిన సేవలను ఈ సందర్భంగా ఎస్పీ గుర్తు చేసుకుంటూ, ఆమె కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ



తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అవసరమైన సమయంలో జిల్లా పోలీ సు శాఖ నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని హా మీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, హోంగార్డు ఆర్ఐ ఎన్. చంద్రశేఖర్, హోంగార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**: కలెక్టర్‌కు యువకుల వినతి**

**ఆసిఫాబాద్, జూన్ 29 ప్రజా జ్యోతి** గుండి గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, నూతన రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గ్రామ యువకులు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని పెద్దవాగుపై పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని, అలాగే గుండి నుంచి బోర్దా గ్రామానికి దూరాన్ని తగ్గించేందుకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని వారు కోరారు. వినతిపై కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు యువకు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టుపెల్లి దీపిక్ చారి, బట్టుపెల్లి



వంశీకృష్ణ చారి, సాయికృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు నుంచి రుణాలు ఇప్పిస్తామని చెప్పి మోసం

### అవర్ ఫుడ్ కంపెనీ సీఈఓ అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)**రుణాలు ఇప్పిస్తా మని చెప్పి బ్యాంకు నుంచి రుణం తీసు కొని తమ ఖాతాలో జమ చే సుకుని లబ్దిదారుల ను మో సం చేసిన అవర్ ఫుడ్ ప్రైవే ట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ బాలా రెడ్డి ని అరెస్ట్ చేసి రి మాండ్ కు తరలించినట్లు ఉ ట్నూర్ ఏఎస్పి రిత్విక్ సాయి ఐపిఎస్ తెలిపారు. సిరికొండ మండలం సోన్ పల్లి గ్రామాని కి చెందిన జాదవ్ మారుతి నా/శీ పండరి గత 16.01.2023 రోజున అవర్ ఫుడ్ ప్రైవే ట్ లిమిటెడ్ కంపెనీవారు దాల్ మిల్లు మిషిన్ ఎస్ బి ఐ బ్యాంకు లోన్ ద్వారా ఇప్పిస్తా నని చెప్పగా తన కూతురి పేరు మీద ఎస్ బి ఐ బ్యాంకు లోన్ తీసుకొని 3,54,000/ రూపాయలు అవర్ ఫుడ్ ప్రై వేట్ లిమిటెడ్ కంపెనీ అకౌంట్‌లో డబ్బులు ట్రాన్స్ఫర్ చేశారు. కానీ రెండు సంవత్సరాల వరకు కూడా దాల్ మిల్లు మిషిన్ లబ్ది దారునికి ఇవ్వకుం డా, రుణం డబ్బులు కూడా తిరిగి ఇవ్వకపోవడం వల్ల సిరి కొండ పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా గత 16-10- 2025న సిరికొండ ఎస్ ఐ అవర్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజెంట్, కంపెనీ సీఈఓ లపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 28 న అవర్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ అయిన సంగారెడ్డి గ్రామానికి చెందిన బాలారెడ్డి వీరారెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఏఎస్ పి వివరించారు. ఇంకా ఎవరైనా వ్యక్తులు నిరుద్యోగులను , లేదా సామాన్య ప్రజలను పథకాల పేరిట మాయ మాటలు చెప్పి మోసం చేసినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని, ఇంకా ఎవరైనా పైన అవర్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మోస పోయి నట్లయితే బాధితులు తమ పరిధిలో వచ్చే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని రిత్విక్ సాయి తెలిపారు.

## బాధితులకు అండగా పోలీసు వ్యవస్థ ఉండాలి

### ప్రజా ఫిర్యాదుల విభాగంలో 34 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

### సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే పరి ష్కరించాలని ఆదేశాలు

### అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించేందుకు ప్రజలు ముందుకు రావాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29,(ప్రజా జ్యోతి)**ంబాధితులకు అండగా పోలీసు వ్యవస్థ ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 34 ఫి ర్యాదులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేరుగా స్వీ కరించారు. ప్రతి ఫిర్యాదు దా రుడి సమస్యను ఓర్పుగా విని, సంబంధిత పోలీసు అధికా రులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు న్యాయం చేయ డమే పోలీసు శాఖ ప్రధాన బా ధ్యత అని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్ర యించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు, చట్టవ్యతిరేక చర్యలపై



సమాచారం ఉన్న వెంటనే 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజే యాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది సునీల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్' కార్యక్రమానికి బట్టిసావర్గం గ్రామస్తుల మద్దతు

**హెల్మెట్ లేనిదే గ్రామంలోకి ప్రవేశం లేదు గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సంపూర్ణ మద్యపాన నిషేధం, గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తుల సంకల్పం**

**తీర్మాన ప్రతిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్‌కు అందజేసిన సర్పంచ్ మెట్పల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు,**

**ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు, మాదకద్ర వ్యాల నియంత్రణ సాధ్యం**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)** జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి మద్దతుగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బట్టిసవర్గం గ్రామస్తులు ఆదర్శప్రాయమైన తీర్మానాలు చేశారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మెట్పల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ను కలిసి గ్రామసభలో ఆమోదించిన తీర్మానాల ప్రతిని అందజేశారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివార ణకు ట్రాఫిక్ నియమ నిబంధ నలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిం చకుండా గ్రామంలోకి ప్రవేశిం చేందుకు అనుమతి ఇవ్వబో మని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. హెల్మెట్ విని యోగాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను పూర్తిగా అరికట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని, గంజాయి సహా ఎలాంటి మాదకద్రవ్యాలకు గ్రామంలో తావు ఇవ్వకుండా మాదక ద్రవ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ స్తులు మరో కీలక తీర్మానం చేశారు. యువత మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండేలా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజ శ్రే యస్సు కోసం ఇటువంటి తీ ర్మానాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. 'అరవై అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తే అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అలాగే మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబాలు, సురక్షితమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు. బట్టిసవర్గం గ్రామం తీసుకున్న ఈ నిర్ణయాలు జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని, ప్రతి గ్రామం రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్ల క్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి సమసలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 68 ఫిర్యాదులు అందాయి. వీటిపై తక్ష ణ చర్యలు తీసుకుని, సంబంధిత శాఖల అధికారులు సమ న్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తీ సుకున్న చర్యలను నిర్ణీత స మయంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఒకే సమస్యపై పదే పదే ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సా రించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజు ల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికా రులపై కఠిన చర్యలు తప్పవ ని హెచ్చరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీక రించిన అధికారులతో పాటు డాక్టరేట్ పొందిన కలెక్టరేట్ ప రిపాలన అధికారిని జిల్లా అధి కారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పా ల్గొన్నారు.

## కుశాల్ కు ఎస్సై సన్మానం



**కెరమెరి,జూన్ 29 ప్రజా జ్యోతి** ఇటీవల భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికైన కుంచపు కుశల్‌ను కెరమెరి ఎస్సై సుదాకర్ సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ మందిరంలో ఘనంగా సన్మానించారు. కుంచపు తిమ్మన్నా, నిలమ్మలమ్మ దంపతుల కుమారుడైన కుశల్ అగ్నివీర్ సాధించడం గర్వకారణమని ఎస్సై కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, యువత మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులకు, దేశానికి సేవ చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కుశల్‌ను ఆదర్శంగా తీసుకుని మిగతా యువత కూడా దేశ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## నవోదయలో నోట్‌బుక్కులు పంపిణీ: సునీల్ బన్సల్ దంపతులు



**ఆసిఫాబాద్ జూన్ 29 ప్రజా జ్యోతి** కెరమెరి మండలంలోని నవోదయ విద్యాలయం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సోమవారం పేద విద్యార్థులకు సునీల్ బన్సల్ దంపతులు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల మాట్లాడే విధానానికి సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అలుగొట్టు తిరుపతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జన్నారం లో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ వర్ధంతి



**మామడ జూన్ 30 (ప్రజా జ్యోతి)**జన్నారం మండలంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ కడెం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, నియోజకవర్గ ప్రగతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం ఆస్పత్రులోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు,పార్టీ కార్యకర్తలు మరియు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి







రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)**ఓటరు జాబితా ప్రత్యేక ఇంటె న్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యు మరేషన్ ఫారాల పంపిణీని నిర్ణీత గడువులోపు పూర్తి చే యాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్ర మ పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీ డియో కాన్ఫరెన్స్ హాల్‌లో జి ల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మా ట్లాడుతూ, ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) మాత్రమే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర వ్యక్తులతో ఫారాల పంపిణీ చేయరాదన్నారు. బీఎల్ఓలు తప్పని సరిగా తమ గుర్తింపు కార్డులు ధరించి విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఎన్యుమరే షన్‌ఫారం అందించి, పూర్తి చేసి తిరిగి సమర్పించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సమర్పించిన ఎన్యుమరే షన్ ఫారాల ఆధారంగానే ముసాయిదా ఓటరు జాబితా రూ పొందించబడుతుందని స్ప ష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, వివిధ మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎన్యుమరేషన్ యాప్‌ను వినియోగించే అధికారం కేవలం బీఎల్ఓలకే ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎన్యుమ రేషన్ ఫారాల పంపిణీని మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాని కి తావులేకుండా అన్ని నిబంధనలు పాటిస్తూ సమర్థవం తంగా నిర్వ హించాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, ఆర్డీ ఓజగదీశ్వర్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్ షార్ట్ ఫిలిం పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)**మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక బాధ్యతలు, రా జ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్‌సీ) నిర్వహిస్తున్న 2026 షార్ట్ ఫిలిం కాంపిటీషన్‌లో జిల్లాకు చెందిన యువత, వి ద్యార్థులు, సినీ అభిరుచి కలి గిన వారు, స్వచ్ఛంద సంస్థ లు, చిత్ర నిర్మాతలు ఉత్సా హంగా పాల్గొని తమ ప్రతిభ ను చాటుకోవాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. మానవ హక్కుల పరిర క్షణ, సమానత్వం, సామాజిక న్యాయం, మహిళలు, పిల్ల లు, వృద్ధులు, దివ్యాంగులు, వెనుకబడిన వర్గాల హక్కులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై రూపొంది చినలఘు చిత్రాలను ఈ పోటీకి పంపవచ్చని తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరూ ఈ పోటీలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. పోటీలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.2 లక్షలు, రెండవ బహు మతిగా రూ.1 లక్ష, మూడవ బహుమతిగా రూ.50 వేల నగదు బహుమతులు అందజే స్తారని పేర్కొన్నారు. అదనంగా జ్యూరీ సిఫార్సు మేరకు గ రిష్టంగా నాలుగు చిత్రాలకు ఒక్కొక్క దానికి రూ.50 వేల చొప్పున సర్టిఫికేట్ ఆఫ్ స్పెషల్ మెన్షన్ ప్రదానం చేయను న్నట్లు తెలిపారు. షార్ట్ ఫిలింలు హిందీ లేదా ఏదైనా భార తీయ భాషలో రూపొందించ వచ్చని, అయితే తప్పనిసరి గా ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్ ఉండా లని సూచించారు. చిత్రం నిడి వి కనీసం మూడు నిమిషా లు, గరిష్టంగా పది నిమిషాలు ఉండాలని తెలిపారు.పోటీకి సంబంధించిన ఎంట్రీలను జూ న్ 30, 2026లోగా గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా ఇ-మెయిల్‌కు పంపా లని కలెక్టర్ తెలిపారు. పోటీ నిబంధనలు, దరఖాస్తు విధా నం తదితర పూర్తి వివరాల కోసం జాతీయ మానవ హ క్కుల కమిషన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించా రు. జిల్లాలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, మీడి యా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘా లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని మానవ హక్కులపై సృజనాత్మక చిత్రా లను రూపొందించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాల ని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించా రు.

## సోయా విత్తనాలు మొలకెత్తక రైతులకు జరిగిన నష్టంపై స మగ్ర విచారణకు ఆదేశాలు

నకిలీ విత్తనాల సరఫరాదారు లపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి)** జైనథ్ మండ లం లక్ష్మీపూర్ గ్రామా నికి చెందిన సోయా రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసి తమకు జరిగిన నష్టాన్ని వివరించారు. వానాకాలం సాగు పై ఎంతో ఆశతో అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి కొనుగోలు చేసిన సోయా విత్తనాల ను పొలాల్లో విత్తినప్పటికీ, ఇప్పటివరకు మొలకెత్తకపో వడంతో తీవ్రంగా నష్టపోయా మని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాధార ణంగా కొద్ది రోజుల్లో మొలకలు రావాల్సిన విత్తనాలు భూ మిలోనే కుళ్లిపోవడం లేదా అసలు మొలకెత్తక పోవడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని" రైతులు కలె క్టర్‌ను కోరారు. రైతుల సమ స్యలను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, లక్ష్మీపూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేప ట్టి మొలకెత్తని సోయా పంట పై పూర్తి నివేదిక సమర్పించా లని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.నకిలీ లేదా నాసి రకం విత్తనాల సరఫరా జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరం గా కఠిన చర్యలు తీసుకుంటామని, నష్టపోయిన రైతులకు న్యా యం జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడు తుందని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, వ్యవసాయ శాఖ అధికా రులు, లక్ష్మీపూర్ గ్రామ రైతు లు, రైతు ప్రతినిధులు పాల్గొ న్నారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో కబీర్ దాస్‌కు ఘన నివాళి

మూఢనమ్మకాలు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా కబీర్ బోధనలు: డా. అశోక్ మహుల్కర్



**ఆసిఫాబాద్ జూన్ 29 ప్రజా జ్యోతి** సంత్ కబీర్ దాస్ జయంతి వేడుకలను సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్‌కు, భక్తి ఉద్యమకారుడు సంత్ కబీర్ దాస్‌కు మధ్య భావజాలపరంగా గురు–శిష్యుల సంబంధం ఉందని అన్నారు. అంబేద్కర్ బుద్ధుడు, కబీర్, జ్యోతిరావ్ పూలేలను తన ముగ్గురు గురువులుగా భావించారని తెలిపారు. కబీర్ దాస్ మతాల్లోని మూఢనమ్మకాలు, అస్పృశ్యత, కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారని, ఇదే సిద్ధాంతాన్ని అంబేద్కర్ జీవితాంతం బలంగా నమ్మి దళితుల విముక్తి కోసం పోరాడారని పేర్కొన్నారు. సమానత్వం, మానవత్వం అనేవి ఇద్దరి బోధనల్లోనూ ప్రధానాంశాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు దుర్గం సునీల్ కుమార్, కార్యదర్శి ప్రతాప్, సమాజ అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, రాజేశ్వర్, సురేందర్, అరుణ్, లడ్డు, రమేశ్, దీప్రత్న, మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి)రుద్రారం పెద్ద బండ సమీపంలో జెసిబి లతో రాత్రి, పగలు అక్రమ ఇసుక తవ్వకాలు

**లారీలతో తరలింపు. పట్టించుకోని అధికారులు**

**సిర్పూర్ కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లకు, సిర్పూర్(టి) తాహాసిల్దార్ కు ఫిర్యాదు:**

**మొరం, ఇసుక అక్రమ రవాణా దారులపై కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుని వాహానాలను జప్తు చేయాలని:**

**డిమాండ్ చేసిన స్థానిక మండల ప్రజలు:**

**జూన్ 29 సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని రుద్రారం, పెద్ద బండ గ్రామల సమీపంలో జెసిబి లతో రాత్రి పగలు అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తూ లారీలో తరలిస్తు న్నారని స్థానికులు, సిర్పూర్ కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల కు అదే విధంగా సిర్పూర్ (టి) తాహాసిల్దార్ రహీముద్దీన్ కు ఫిర్యాదు చేశారు. స్థానికులు మాట్లాడుతూ రుద్రారం,పెద్ద బండ గ్రామ సమీపంలోని సర్వే నంబర్: 84 పురంబోకు భూమి నుండి కొందరు వ్యక్తులు కొన్ని వేల క్యూబిక్ మీటర్ల మొరం జెసిబి ట్రక్కులతో తీసి లారీల్లో వివిధ ప్రాంతాలకు దొంగతనంగా అక్రమ రవాణా చేస్తూ తరలిస్తు న్నారని అన్నారు ఇప్పటి వరకు 30 నుండి 40 మీటర్ల లోతు తవ్వారని అయినా ఏ అధికారి పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇసుక కూడా ఏలాంటి అనుమతి లేకుండా తరలిస్తు, మొరం రోడ్డు వేసుకొని ప్రభుత్వ ఖనిజాలకు గండి కొడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి రుసుము చెల్లించి ఇసుక ను తరలించాలని నిబంధనలో ఉన్న నామ మాత్రంగా ఏదో కొంత రుసుము చెల్లించి జెసిబి లతో ఇసుక, మొరం తవ్వకాలు చేసి లారీలతో తరలిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వివాహరిస్తు న్నారని స్థానిక ప్రజలు దుయ్య. బట్టారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి జెసిబి లతో తవ్వి అక్రమంగా తరలిస్తున్న మొరం,ఇసుక అక్రమ రవాణాదారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి వారి వాహానాలను జప్తు చేయాలని స్థానిక మండల ప్రజలు అధికారులను కోరారు.

## శంకర్ పల్లి తహాసిల్దార్ సురేందర్ ను కలిసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు బ్యాగరి రాజు..

**శంకర్ పల్లి;** ఇటీవల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా సభ్యులుగా బ్యాగరి రాజు నియమించబడ్డారు. జిల్లా కలెక్టర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం శంకర్ పల్లి మండల తహాసిల్దార్ సురేందర్ ను బ్యాగరి రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా తహాసిల్దార్ సురేందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పక్షాన నిలిచి వారి సమస్యలను తీర్చాలని బ్యాగరి రాజును కోరారు. ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూముల సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తొండ యాదయ్య పాల్గొన్నారు.

## శంకర్పల్లి మోడల్ స్కూల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు: ప్రిన్సిపల్ శోభారాణి..

**శంకర్ పల్లి;** శంకర్పల్లి పీఎం తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి సోమవారం తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఏసిఈ సీట్లకు జులై 1 న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు బోనఫైడ్, టిసి, టెన్త్ మార్క్స్ మెమోతో కళాశాలకు రావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## విద్యార్థిగా మారి.. పాఠాలు వింటున్న కలెక్టర్

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల** నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు.పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలు తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థిని

**చాగలమర్రి** : చాగలమర్రి మండల పరిధిలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నుంచి ఒంగోలు ఐఐఐటీ లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ ఓ.ూ. అన్సర్ భాష గారు తెలిపారు. పాఠశాల విద్యార్థిని అయిన ఐ . ఆనంద కుమారి పదవ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ఉన్నత స్థాయి ర్యాంకు సాధించడమే కాకుండా ఐఐఐటీ ఫలితాలలో ఒంగోలు లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని అభినందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, వారి కృషి మరియు పట్టుదల, మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థిని ఈ అద్భుత విజయం పై తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు

## అదుపు తప్పి బోల్తా పడ్డ సెలైన్ లోడ్ ఐచర్

**తుగ్గలి** : తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం విద్యుత్ ఉపకేంద్రం మలుపు వద్ద చెన్నైకు సెలైన్ బాటిల్ లోడ్ తో వెళ్తున్న ఎంహెచ్ 04 ఎల్ఈ 3783 ఐచర్ వాహనం సోమవారం రోజున అదుపుతప్పి బోల్తా పడింది.ఐచర్ వాహనం బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని,ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలియజేశారు.ఐచర్ బోల్తా పడడంతో లారీలో గల సెలైన్ బాటిల్స్ చెల్లాచెదురుగా పడిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలుసుకొని విచారణ చేపట్టారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక**

**రాజన్న సిరిసిల్ల** : ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. × డివిజన్ స్థాయి ప్రజావాణిలో...సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి . సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభలో అందరూ పాల్గొనాలి ఉపముఖ్యమంత్రి భట్టి

**మధిర :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం మధిర నియోజకవర్గంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. , రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కేబినెట్ మంత్రులందరం కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము. రేపు సాయంత్రం 4:00 గంటలకు హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సును లాంఛనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరూ తమ తమ గ్రామాల్లోని రైతు వేదికల ద్వారా ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరుతున్నాను. ధిర నియోజకవర్గంలో జరగాల్సిన 'రైతు ఆశీర్వాద సభ'కు సంబంధించిన కొత్త తేదీని వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే త్వరలో ప్రకటిస్తాము. దుగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి, అనంతరం లక్షలాది మంది రైతుల సమక్షంలో మరింత ఘనంగా రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తాం. రైతన్నలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఈ మార్పులు చేశాము. అందరూ సహకరించాలని కోరుతున్నానని అన్?నారు..

## కాజీపేటలో భారీగా గంజాయి పట్టివేత:

**ఇద్దరు నిందితుల అరెస్ట్ ఆటో సీజ్**

**హనుమకొండ** : హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితుల నుంచి సుమారు రూ.70,000 విలువైన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు:? కాజీపేట ఉమెన్ సబ్-ఇన్స్పెక్టర్ ఎస్. మౌనిక కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్తో కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.నిందితుల వివరాలు:?విచారణలో నిందితులను ఈ కింది విధంగా గుర్తించారు.?బొల్ల ప్రవీణ్ కుమార్ కడిపికొండ, హనుమకొండ నివాసి వృత్తి డైరీ ఫామ్,మొహమ్మద్ అఫ్జాల్ పాషా కాజీపేట నివాసి వృత్తి ఆటో డ్రైవర్,?ఈ కేసులో మరో నిందితుడైన ఎండి సల్మాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మహారాష్ట్ర నుంచి సరఫరా?పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో స్టైట్ జాన్ స్కూల్లో చదువుకున్నప్పటి నుండి గంజాయికి బానిసలయ్యారని తేలింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో, మహారాష్ట్రలో తక్కువ ధరకు రూ. 10,000 గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ కాజీపేట ప్రాంతంలో రూ. 70,000కు విక్రయించేందుకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే ఆటో నెంబర్ ఝా03-జఆ-4914 లో తరలిస్తుండగా పోలీసులకు చిక్కారు.స్వాధీనం చేసుకున్న సొత్తు:?గంజాయి1 కేజీ 400 గ్రాములు విలువ సుమారు రూ. 70,000,?వాహనం బజాజ్ ఆటో ఝా03-జఆ-4914,?రెండు సెల్ ఫోన్లు రెడ్మి13 ప్రో మరియు ఒప్పో